

2 లో..

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 23 మార్చి 2026 పేజీలు : 14




# కోడి కూయకముందే 'క్వార్టర్' షురూ!

పేజీ 7 లో

చౌటుప్పల్, మార్చి 22 (ప్రజా జ్యోతి):

చౌటుప్పల్ మండలంలో తెల్లవారుజామునే మద్యం ఏరులు..

అధికారుల కళ్లు గప్పి కాదు, కళ్ల ముందే!

ప్రజాప్రతినిధుల ఆదేశాలు బేఖాతర్!

## కారు దిగి... హస్తం గూటికి చేరిన వార్డు సభ్యులు

ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరటం శుభ పరిణామం
-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ,మార్చి 22,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేసి సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవంతిపురం గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరైన ఎమ్మెల్యే సమక్షంలో 3వ, వార్డు సభ్యురాలు చెలిమేల పద్మ, 4వ,వార్డుసభ్యుడు మోతె వెంకటయ్య లు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే ...మిగతా 2లో బి

### ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్

# యుద్ధం ఆపాలి

ప్రపంచ రౌడీలుగా మారిన ట్రంపు, నేతన్యహు

ప్రజలకు సరిపడ గ్యాస్ సరఫరా చేయాలి

సిపిఎం జిల్లా నాయకుడు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్

అల్లందేవి చెరువులో సిపిఎం రాస్తారోకో



సంస్థాన్ నారాయణపురం, మార్చి 22, (ప్రజాజ్యోతి) : ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని సిపిఐఎం జిల్లా నాయకుడు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయిల్ అధ్యక్షుడు నేతన్యహు లు ప్రపంచ రౌడీలుగా మారారని ధ్వజమెత్తారు. అక్రమంగా ఇరాన్ పై దౌర్జన్యంగా యుద్ధం చేస్తూ ప్రజలను హతమారుస్తున్నారని ...మిగతా 2లో

## ఎమ్మెల్యే వేములకు సన్మానం

రామన్నపేట,మార్చి 22 ప్రజా జ్యోతి

తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విద్య నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని సూరారం సర్పంచ్ బమిటిక శ్రీనివాస్ వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట విష్ణు యాదవ్ తదితరులు ఉన్నారు.





2

## గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నాంపల్లి,మార్చి,22(ప్రజా జ్యోతి):మండలంలోని సుంకిశాలకు చెందిన సీఎం సహాయ నిధి లబ్ధిదారులు బొమ్ము బక్కయ్య కు రూ. 9000 మరియు కొత్తగొల్ల వెంకటమ్మ కుమార్తె మావిళ్ళ మౌనిక-సైదయ్య లకు రూ. 36, 000 సీఎం సహాయనిధి చెక్కులను తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తుందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకిశాల గ్రామ మాజీ సర్పంచ్ భాషిపాక రామన్న, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కారుదిగి...హస్తం గూటికి చేరిన వార్డు సభ్యులు

### ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరటం శుభ పరిణామం

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ ఆర్ పనితీరు కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరటం శుభపరిణామమని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్,మర్రి ఎలియాస్,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం

### సామల రామారెడ్డి కి అభినందనల వెల్లువ

**కోదాడ టౌన్, మార్చి22(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సాముల రాంరెడ్డి ఘన విజయాన్ని సాధించడం పట్ల న్యాయవాద వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. న్యాయ సేవలకు అంకితభావంతో పనిచేస్తూ, సహచరుల విశ్వాసాన్ని సంపాదించుకున్న ఆయన ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏజీపీ సంపేట సుధాకర్ గౌడ్ ఆదివారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.న్యాయవాదుల హక్కులు, సంక్షేమం, న్యాయవ్యవస్థ అభివృద్ధికి ఆయన కృషి మరింత బలపడాలని ఆకాంక్షించారు.న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో సామల రామ్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని, బార్ కౌన్సిల్‌ను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన విజయం న్యాయవాదుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విజయం ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా, న్యాయవాదుల సమిష్టి సంకల్పానికి ప్రతిబింబమని పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది లంజపల్లి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలి

### ప్రపంచ రౌడీలుగా మారిన ట్రంపు, నేతన్యహు

### ప్రజలకు సరిపడ గ్యాస్ సరఫరా చేయాలి

### సిపిఎం జిల్లా నాయకుడు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్

### అల్లందేవి చెరువులో సిపిఎం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ప్రపంచ ప్రజలకు గ్యాస్ పెట్రోల్ డీజిల్ అందకుండా ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో ఆదివారం గ్యాస్ సిలిండర్ తో రాస్తారోకో నిర్వహించారు. అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై దాడి చేసి ప్రధాని అక్కడి మంత్రులను అధికారులను చంపడం నీచమైన చర్య అన్నారు. భారత ప్రధాని అమెరికా యుధోన్మాదాన్ని ఖండించలేని స్థితిలో ఉన్నాడని విమర్శించారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా సామాన్య ప్రజలు చిరు వ్యాపారులు చిన్నచిన్న హోటల్ నడుపుకునే వాళ్లు గ్యాస్ సిలిండర్లు లభించక ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుద్యోగులుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్లో గ్యాస్ పెట్రోల్ ధరలను పెంచడానికి ఖండించారు. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని అమెరికా ఇజ్రాయిల్ అధ్యక్షులపై ఒత్తిడి తెచ్చి యుద్ధాన్ని నిలిపివేయాలని ప్రధాని మోడీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు జనిగల నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, నాయకులు గుండు లింగస్వామి, జెనిగల పద్మ, ఉప్పలపల్లి బాలు, గుండు నరసింహ, బి నర్సిరెడ్డి, వెంకటేష్, ప్రభాకర్, జంగయ్య, రామానుజయ, పుష్పమ్మ, దశరథ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మనం నడవాల్సిందే... ఎంతకాలం ఇలా?" -- మెహర్ నగర్ కథ"

**భూదాన్ పోచంపల్లి, మార్చి 22 (ప్రజాజ్యోతి):**

మండలంలోని మెహర్ నగర్ గ్రామం... ప్రతి ఉదయం ఇక్కడ జీవితం ఒకే కష్టంతో ప్రారంభమవుతుంది. పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు, పనికి బయలుదేరే యువకులు, బయటకు వెళ్ళే పెద్దలు అందరూ ఒకే ఆలోచనతో ముందుకు వస్తారు... "ఈరోజు కూడా నడవాల్సిందే". గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల, వారు కిలోమీటర్ల దూరంలో ఉన్న జలాల్పురం గ్రామం వరకు నడిచి వెళ్లి, అక్కడ బస్సు కోసం వేచి చూడాల్సి వస్తుంది. వేడి ఎండలో, వర్షపు చినుకులో, చలిలో కూడా ఇదే త్యాగం. చిన్న పిల్లల కాళ్ల నొప్పి, చెడిపడిన రుద్రాలా ఉన్న పెద్దల మనసు---అన్నీ ఈ ప్రయాణంలో వేదనగా మిగులుతున్నాయి. నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాటలుగానే మిగిలిపోయాయని వారు బాధతో చెబుతున్నారు. "మాకు బస్ కల్పిస్తానని చెప్పారు... కానీ నిజానికి మన కష్టాలు రోజూ అదే" అని వాపోతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉద్యోగార్థుల ఆశలు, సాధారణ ప్రజల రోజు ప్రాణం ఇవన్నీ బస్సు సౌకర్యం లేక అడ్డంకులుగా మారి ఉన్నాయి. ఇంకా ఎంతకాలం ఇలా?.. ఇది ప్రతీ ఇంట్లో వినిపించే ఒక నిశ్శబ్దం. మెహర్ నగర్ ప్రజల కష్టాలు తీర్చడానికి బస్ సౌకర్యం కల్పించాలని అందుకు నాయకులు పూనుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం

**హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర బడ్జెట్ లో గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ ఆరోపించారు.ఆదివారం హాలియా పట్టణం లోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన నిధులను తగ్గించారని,ఐటిడిఏ ల హామీలు నెరవేరలేదని విమర్శించారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రూ.25 లక్షల రూపాయలు తండాల అభివృద్ధికి ఇస్తామని ఇప్పటివరకు ఏ ఒక్క గిరిజన తండా కు రూ 5 లు ఇవ్వలేదని ఆరోపించారు.100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు.రాబోయే ఎన్నికల్లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దవూర బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్,మాజీ డిసిసిబి డైరెక్టర్ జయరాం నాయక్,సర్పంచ్ బిచ్చు నాయక్, సుశీల్ నాయక్,రవి నాయక్,కిషన్ నాయక్,సీతారాం నాయక్,రాజేష్ నాయక్,శ్రీను నాయక్, హనుమంతు నాయక్,శివ నాయక్,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోగులమల్లెపల్లి గ్రామంలో మెఘా క్రికెట్ టోర్నమెంట్

**ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న క్రికెట్ టోర్నీ**




చింతపల్లి మార్చి 22(ప్రజాజ్యోతి)శ్రీరామ నవమి జాతర సందర్భంగా చింతపల్లి మండలం మోదుగులమల్లెపల్లి గ్రామంలోని ఈ నెల 27 నుండి ఎం.పిఎల్ సీజన్ 01 క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్లు ఆ గ్రామ సర్పంచి ముద్దం ముద్దం మల్లేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ క్రికెట్ శ్రీశ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్ర స్వామి జాతర సబరాల్లో భాగంగా జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ మండలం జట్టు అయిన ఈ టోర్నీలో పాల్గొనవచ్చున్నారు.టోర్నీలో పాల్గొనాలి అనుకునే జట్లు ముందుగా 2000 వేలు ఎంట్రీ ఫీజ్ చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.టోర్నీలో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతి రవిశంకర్ రెడ్డి (కుర్మపల్లి)50 వేల బహుమతి, ద్వితీయ బహుమతి 25 వేలు స్థానికి సర్పంచి ముద్దం మల్లేష్ అందజేయనున్నట్లు తెలిపారు.టోర్నీలో పాల్గొనాలి అనుకునే జట్లు ఆర్గనైజర్లు అబ్బయ్య 9000304430, సురేష్ 939894542,అనిల్ 6303197266 ఈ నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీ ఫీజ్ చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి మ్యాచ్ కి 10 ఓవర్లు, సెమి ఫైనల్ కి 12 ఓవర్లు కాగా ఫైనల్ మ్యాచ్ కి 15 ఓవర్లు కాగా ప్రతి జట్టు నియమనిబంధనల ప్రకారమే ఆడాలన్నారు.ఈ టోర్నీ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు మోదుగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ తెలిపారు.

# రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



నాంపల్లి, మార్చి 22 (ప్రజా జ్యోతి):మండల పరిధిలోని స్వాములవారి లింగోటం లో శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఆదివారం గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ నూతన కమిటీనీ ఎన్నుకోగా, ఏడుదొడ్ల నర్సిరెడ్డి ని చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అతి పురతనమైన రామలింగేశ్వర స్వామి ఆలయం ఇక్కడి స్థల పురాణం ప్రకారం వందల ఏళ్ల క్రితం శంకరాచార్యులు ప్రతిష్టించిన లింగంగా,గతంలో అగ్రహారంగా ఉండేదని చెపుతారు. ఇలాంటి దేవాలయం నేడు శిథిలావస్థకు చేరింది. కొంత మంది దాతలు పలు మరమ్మత్తులు చేపించినా కానీ నూతన దేవాలయ నిర్మాణం కలగానే మిగిలిపోయింది.ప్రజల ఆకాంక్ష మేరకు మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి దేవాలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకొని అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# మరో సారి భువనగిరి ఎమ్మెల్యే గా కుంభం గెలుపు కొరకు కృషి చేస్తా

**నూతన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ )**



భువనగిరి,మార్చ్ 22 (ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని వివేరా హోటల్ లో పీసీసీ,కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఎండీ మాజహర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ నియామక పత్రాన్ని,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐల్లయ్య ఎంపీ,చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భం గా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్ మాట్లా డుతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య,మంత్రి రేవంత్ రెడ్డి కి పీసీసీ,అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,డీసీసీ అధ్యక్షు లు బిర్లా ఐలయ్య కి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా భువనగిరి,అభివృద్ధి ప్రధాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వం లో ఎల్లప్పుడు సేవజేస్తూ,జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ప్రజ పాలన కార్య క్రమాలు,ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం బలుపేతంగా కృషి చేస్తానని నియోజక వర్గంలో,కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో, భువనగిరి అసెంబ్లీ స్థానాన్ని,మరోసారి గెలిపించే విధంగా కృషి చేస్తానని నాపై బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసే నిబద్ధ నిబద్ధత గల క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా,ఈరోజు మహేష్ కుమార్ గౌడ్,చేతుల మీదుగా ప్రతి కార్యకర్త జిల్లా కార్యవర్గ నియమక పత్రాన్ని అందుకో వడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కి కృషి చేయండి

**మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి**

**పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి**

**ఎప్పుడు తండ్రి కొడుకులు ఊరి అభివృద్ధి గురించి చెప్పడం**

**వాస్తవంగా ఊరి ప్రజలు కట్టుకున్న పుణ్యం పీసీసీ అధ్యక్షులు**

**భువనగిరి,రూరల్ మార్చ్ 22**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని వివేరా హోటల్ లో డీసీసీ,కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణప్రదేశ్,పీసీసీ,అధ్యక్షులు,మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.వారికి స్వాగతం పలికి,పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా,కలిసిన తిమ్మాపురం,గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,భువనగిరి మాజీ,సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఈ సందర్భంగా తిమ్మాపురం,గ్రామస్థులకు రావాల్సిన నిధులు ముఖ్య మంత్రి తో మాట్లాడి, మంజూరు చేయాలనీ అన్నారు.అదే విధంగా గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పీసీసీ అధ్యక్షులు తండ్రి కొడుకులకు ఎప్పుడు కూడ అభివృద్ధి గురించి ఆలోచన చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. తప్పకుండా తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని ఇట్టి విషయాన్నీ,సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్**

**ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి**

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తొందరలోనే కర్రు కాల్చి వాత పెడతారని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మొదటి నుంచే మోసం చేస్తుందని అనిఆరోపించారు. బీసీల అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఆమెని నిలబెట్టలేదన్నారు. సంవత్సరానికి 20వేల కోట్ల ఇస్తామని బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించినప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ రిజర్వేషన్ అమలు అయితే విద్య వైద్య ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. డెడికేషన్ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి జాతీయ స్థాయిలో కూడా ప్రతిపాదన తీసుకెళ్తామని హామీ ఇచ్చిన ఆచారంలోకి రాలేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధులు ముఖ్యంగా మంత్రులు ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పిన స్థానిక సంస్థల ఎన్నికలకు ఆ హామీ లేకుండానే నిర్వహించారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే నిర్వహించాన్నారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలిచి చెప్పాలన్నారు. బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 56% ఉన్న బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ చైర్మన్ శంకరయ్య, మున్సిపల్ కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్ , నాయకులు బాలస్వామి, పయాజు, బన్నీ, ఉప్పలయ్య, పాల్గొన్నారు



# రైతు భరోసా నిధులు విడుదల చేసి.. రైతు సంక్షేమ కార్యక్రమాలు వివరించిన సీఎం

## వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన ఎమ్మెల్సీ కె ఎస్ ఎన్,అధికారులు,రైతులు

**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఆదివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుభరోసా మొదటి విడత నిధులను విడుదల చేశారు. అనంతరం ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ని ప్రారంభించారు అనంతరం రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మూడు విడతల్లో రైతు భరోసా రాష్ట్రంలోని రైతులందరికీ అందజేస్తామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమా లను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. నిధుల లేమితో కొద్దిగా లేట్ అయిన అనుకున్న హామీ ప్రకారం రైతు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్, ఏఈఓ లు రమేష్,షఫీ, గోపి, జ్యోతి,అఫ్రీన్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు,రైతులు పాల్గొన్నారు.







# ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులుగా వంగూరి అంజి యాదవ్.

**నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి.**



ఉప సర్పంచుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా వంగూరి అంజి యాదవ్ నియమితులు అయ్యారు.ఆదివారం హైద్రాబాద్ లో జరిగిన ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో వంగూరి అంజి యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంజి యాదవ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ కు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కరించడానికి పాటుపడతానని,ఉప సర్పంచుల సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డికి సన్మానం

**రామన్నపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)**



ఇటీవల కాంగ్రెస్ పార్టీ డిసిసి నియామకాల్లో డిసిసి ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట మండల వెల్లంకి గ్రామానికి చెందిన తిమ్మాపురం మహేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండాల నరసింహ ఎన్నికై భువనగిరిలో ఉన్న వివేరా హోటల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి పున్న జగన్మోహన్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, తాళ్లపల్లి సత్తిరెడ్డి,పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, శంభాల వెంకన్న తదితరులు శాలువాతో కప్పి సన్మానించారు.

# ఆయిల్ పామ్ రైతులకు బంగారు భవిష్యత్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 22 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలోని సిద్దిపేట జిల్లా నాంగ్నూర్ మండలం నర్మట్ట గ్రామంలో టీజీఓయిల్ఫెడ్ (తెలంగాణ ఆయిల్ ఫెడ్) ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు పామ్ ఆయిల్ రిఫైనరీ పునాది రాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. “ప్రజాపాలనలో -- రైతు ఉత్సవాలు” కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి రైతు వేదిక నుండి లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, ఆధునిక



ప్రాసెసింగ్ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలపై వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు తెలంగాణలో వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడడంతో పాటు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలం నుండి సుమారు 150 మంది రైతులను ప్రత్యక్ష వీక్షణ కోసం పంపించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి. వెంకటరమణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎ. సైలజా రెడ్డి, ఏఈఓలు శ్వేత, ప్రియంక, స్వప్న, నరేష్, స్థానిక రైతులు మరియు వ్యవసాయ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం కు శుభాకాంక్షలు తెలిపిన నరసింహా చార్యులు

నార్కట్ పల్లి, మార్చి 22( ప్రజా జ్యోతి): నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు తెలంగాణ ప్రభుత్వం శాసనసభ వీఫ్ పదవి వచ్చినందుకు నార్కట్పల్లి మండల కేంద్రం మాంద్ర గ్రామానికి చెందిన వేద పండితులు, పలు జిల్లా రాష్ట్ర, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత ఉత్తర పల్లి నరసింహ చార్యులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చా అని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండ రమేష్ యాదవ్, గుండె రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అజ్మీర తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన...

**అనంతగిరి మార్చి 22 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండలంఅజ్మీర తండా గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం సర్పంచ్ అజ్మీరా శ్రీవిద్య బాలకృష్ణ శంఖుస్థాపన చేశారు. సర్పంచ్ శ్రీవిద్య మాట్లాడుతూ, “ప్రతి గ్రామస్తుడుసౌకర్యవంతమైన రహదారులలో ప్రయాణించేందుకు సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మాణం జరుగుతున్నది. తండా మొత్తం రహదారులు పునరుద్ధరించబడతాయిఅని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రమేశ్ బాబు, ఉపసర్పంచ్ కళ్యాణి సురేష్, మాజీ సర్పంచ్ సాగర్, మరియు వార్డు మెంబర్లు ప్రతాప్, బోడమ్మ, అలివేలు, బాలాజీ,సిబ్బంది సురేష్, పాల్గొన్నారు



# నూతన పూజారి కుళ్ళ మల్లయ్య

ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పెట బీరప్ప గుడి నూతన పూజారి గా కుళ్ళ మల్లయ్య ను కుళ్ళ సంఘము సభ్యులు ఆదివారం రోజున స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ పూజారి కుళ్ళ సిద్దులు ను సంఘము సభ్యులు ఘనంగా శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘము అధ్యక్షులు కుళ్ళ శేఖర్, కుళ్ళ రోషయ్య, సాయిలు, బుచ్చయ్య, సత్తయ్య, రాంనర్సయ్య, సిద్దులు, నర్సింహులు, జహంగీర్, సిద్దులు,, భాస్కర్, సంపత్, శ్రీశైలం, శ్రీధర్, యుగేందర్, మహేష్, ప్రవీణ్, ధీరజ్, మధు, పాల్గొన్నారు

# ఏలూరి రవి కుటుంబానికి చేయూత



రామన్నపేట మార్చి 22 ప్రజా జ్యోతి

రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన ఏలూరు రవి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఎన్ గౌడ్ 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య పుట్టల మహేష్ మేడి సంతోష్ గట్టు బాలు బులచ్చి నరసింహ గౌడ్ ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

కోదాడ టౌన్,మార్చి22 (ప్రజా జ్యోతి):

యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. ఆదివారం మాతా నగర్ 27వ వార్డు యూత్ ప్రెసిడెంట్‌గా షేక్ సైదాను నియమించారు. కౌన్సిలర్ షాబుద్దీన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను గడప,గడపకు తీసుకు వెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సైదాకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్,హరిఫ్,కాశీం, మున్నా, బాబ్బు,రహీం, సాయి, శ్రీను,జలాల్, ఉమార్, హనీఫ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# పట్నం నుంచి పల్లెదాక డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

## - భగత్ సింగ్ యువజనోత్సవాల ర్యాలీలో సిఐ సతీష్ రెడ్డి యువతకు పిలుపు..

హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి)



పట్నం నుంచి పల్లె దాకా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు.భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కే రన్ ను ఆదివారం హాలియా ప్రధాన సెంటర్ లో జెండా ఊపి సీఐ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి విద్యార్థులు ముందుండాలన్నారు. తాత్కాలిక ఉపశమనం కోసం భవిష్యత్తు అంధకారం చేసుకోకూడదని విద్యార్థులకు సూచించారు.డ్రగ్స్ సేవించడం ద్వారా ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు.గంజాయి విక్రయం వినియోగంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపడుతామని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ ఆశయాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్,డివిజన్ అధ్యక్షులు జగదీష్,ఎమ్మెన్నార్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి,రాజు కత్తి శ్రీనివాస్ రెడ్డి,రేవేల్లి వెంకన్న, కారంపూడి ధనమ్మ,కత్తి కోటిరెడ్డి ప్రశాంత్,వీరా సింగ్,వెంకట్ రెడ్డి రాజేష్,చంద్రశేఖర్,జయకృష్ణ వర్షిత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందనపల్లి లో ప్రపంచ వాటర్ డే ఉత్సవాలు

ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో ప్రపంచ వాటర్ డే సందర్భంగా జల్ మహోత్స కార్యక్రమం మిషన్ భగీరథ ఏఈ సుప్రియ ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎస్సీ ఈ కిష్టయ్య, ఈఈ కరుణాకర్, డీఈఈ పద్మావతి, స్వాతి హాజరై మాట్లాడుతూ నీటి యొక్క ఉపయోగాలు నీరును వృద్ధి చేయకుండా భవిష్యత్తులో అటువంటి సమస్య లేకుండా చూసుకోవడం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక, మండల ఎంపీఓ అనురాధ దేవి, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, అంగన్వాడి టీచర్ రాజమణి, వార్డు సభ్యులు ఉట్కూరు అంజయ్య, మహిళలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# మోటకొండూరు కురుమ సంఘం అధ్యక్షుడిగా చంద్రయ్య

ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా కురుమ సంఘం అధ్యక్షులుగా రేగు చంద్రయ్య ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పరశురాములు ,పాండు, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కోశాధికారిగా భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులుగా సుధీర్ వెంకటేష్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఐలయ్య ,రాజు ,మురళి, శ్రీకాంత్ ,రాజు ,మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మొదటి నుంచే మోసం చేస్తోందని అనుముల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఆరోపించారు.బీసీల అభివృద్ధికి భారీగా బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన హామీని రాష్ట్ర సర్కార్ నిలబెట్టుకోలేదని విమర్శించారు.హాలియా పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏటా బీసీలకు 20 వేల కోట్లు ఇస్తామని,42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని చెప్పిన అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు.రిజర్వేషన్ అమలయితే విద్య వైద్య ఉద్యోగ రంగాలలో బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పిన స్థానిక సంస్థల ఎన్నికలను లేకుండానే నిర్వహించారని విమర్శించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పిడిగం నాగయ్య,మెరుగు రామలింగయ్య,నల్లగొండ సుధాకర్,తాటి సత్యపాల్, లకుమాల మధుబాబు, ఆవుల సైదులు,చేగొండి కృష్ణ,బొల్లం సైదులు,సురభి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్ వై ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

**ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి**

సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ తాపీజే ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం జిల్లా కమిటీ సభ్యులు కలిసి సమస్త ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థాపికులు చైర్మన్ డాక్టర్ లోకేష్ ముదిరాజ్ , హాజరై మాట్లాడుతూ సంస్థ వాట్సాప్ మధ్యాహ్నం ద్వారా స్టేట్ సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు చదివే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కవాతు శిక్షణ బుక్స్ ఆన్లైన్ క్లాసెస్ చెబుతూ ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 175 మంది పైగా విద్యార్థులను ఆర్మీ ఫార్మలిటరీ నేవీ ఎయిర్ఫోర్స్ ఉద్యోగులకు ఎంపిక అయ్యేలా చేసిందని ఇక మునుముందు తమ సంస్థ సేవలను నిరుపేద కుటుంబం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నిజాయితీగా



సన్నధానమైన అభ్యర్థులకు చెరువ అయ్యేల చూస్తామని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాదు, జెఎన్టు సెక్రటరీ నితీష్, రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ, వీరన్న, మహేష్, జిల్లా కమిటీ సభ్యులు విక్రమ్ ,ఆదిత్య ప్రవీణ్, నర్సింగ్ ,జ్యోతి ,సంతోషిని తదితరు పాల్గొన్నారు.

# డిసిసి ప్రధాన కార్యదర్శిగా గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి

### నియామక పత్రం అందించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 22, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఆదివారం ఈ మేరకు హైదరాబాదులోని గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అందుకున్నారు. తనకు డిసిసి ప్రధాన కార్యదర్శి పదవి లో రెండవసారి నియామకం చేసినందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డి సి సి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య లకు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# అమెరికా చేతిలో కీలుబొమ్మ లా మోడీ

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**

సామ్రాజ్యవాది అయిన ట్రంప్ ఇరాన్ దేశంపై జరుపుతున్న యుద్ధాన్ని ఆపాలంటూ భారత ప్రధాని మోడీ పార్లమెంటులో తీర్మానం కూడా ప్రవేశపెట్టకుండా ఆయన అడుగులకు మడుగులొత్తుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.జిల్లా సిపిఎం సమావేశం ఆదివారంమిర్యాలగూడలో రాష్ట్రకమిటీ సభ్యుడు డబ్బికారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధమారణ కాండ వల్ల ఆయిల్ సంక్షోభం, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు కోలుకోలేని స్థితి ఏర్పడిం దన్నారు.యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి వ్యతిరేకించినా ట్రంప్ తన ఆధిపత్య ధోరణి మానుకోవడంలేదన్నారు. భారత ప్రధాని మోదీ వెనిజులా దేశ పర్యటనకు వెళ్లి అక్కడ అమెరికా యుద్ధ వైఖరిని ఖండించ లేదన్నారు.ఇది శాంతికి భంగమన్నారు . దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే విధంగా మోడీ వ్యవహారంఉన్నదన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకాన్నినిర్వీర్యంచేసి ,ద200 రోజులు ఉపాధి కల్పించాల్సి ఉండగా, 120 రోజులకు తగ్గించిందన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను బాగా చేయు విధంగా నాలుగు కార్మిక కోడ్ లుగా పెట్టి వారిలో అభద్రతకల్పించారన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరిస్తూ భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మి




కోట్లుకూడబెట్టుకుంటున్నారని అడవిలోనించే గిరిజనులకు అండగా ఉంటున్నమావోయిస్టులను అంతమొందించే విధంగా వారిని ఏరివేత కార్యక్రమం చేపట్టాడ న్నారు.తమ పార్టీ లౌకిక శక్తులను కూడగట్టుకుని బిజెపిని వ్యతిరేకంగా పోరాడనుందన్నారు. సమావేశాల్లో పాల్గొన్నా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ఉన్నపాలకులు ప్రజావ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నారని దీన్ని ఏమాత్రం సహించ బోమని ప్రజా ఉద్యమాల ద్వారాప్రజలను చైతన్యం చేస్తామన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు నారీ ఐలయ్య,చిన్నపాప లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గరికపాటి మీకు ఆకలి అంటే ఏమిటో తెలుసా?

**కోదాడ టౌన్, మార్చి22(ప్రజా జ్యోతి):**

కోదాడ,పేదరికం అంటే ఏమిటో తెలియని గరికపాటి పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం పట్ల బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోదాడలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాటలను అమ్ముకొని బ్రతికే వారికి పేదవాడి ఆకలి గురించి ఏమి తెలుసు? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమజీవులు చెమట, రక్తం దారపోసి దేశానికి సంపద ఉత్పత్తి చేసే పేదవాడి శ్రమ గురించి ఏమి తెలుసునని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో పేదవారికి కూడు, గుడ్డ, నీడ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రవచనాలు చెబుతున్నామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకొని ఉన్నత పదవుల్లోకి వెళ్లారని, కాలే కడుపులతో చదువుకోవడం ఎలా అని ప్రశ్నించారు. గరికపాటి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని రాములు డిమాండ్ చేశారు.



# ప్రపంచం మంచినీటి పొదుపు దినోత్సవం

**ఆలేరు మార్చి 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మేరా యువభారత్ నల్గొండ వారి సహకారంతో ప్రిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రపంచ మంచినీటి పొదుపు దినోత్సవం స్వచ్ఛభారత్ స్వతంత్ర అమరవీరుల స్మారక దినోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ ఆలేరు మండలంలో 10 యువజన సంఘాలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేయడం జరిగిందన్నారు. యువత సామాజిక సేవ చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర




సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత మంచి కార్యక్రమాలు చేయాలని వారు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువభారత్ నల్గొండ జిల్లా అధికారి రాజేష్, యాదగిరి, సందీప్ నాయక్, తెలంగాణ మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, సభాధ్యక్షులు నాగయ్య, యువజన సంఘాల సమితి అధ్యక్షుడు మహేష్, సుభాష్ యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, బజరంగ్ యూత్ అసోసియే అధ్యక్షుడు సాయి, సంతోష్ యూత్ అధ్యక్షుడు రంజిత్, తిలక్ యూత్ అధ్యక్షుడు భాను, రామ్ శివాజీ యూత్ అధ్యక్షులు గ్రామాల యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యలపై పోరాడుతా..

అమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను




**నల్గొండ మార్చి 22 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం అవాలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన ఆ పార్టీ తెలంగాణా ఇంచార్జి ప్రియాంక కాక్కర్ కి , రాష్ట్ర కన్వీనర్ హేమాజిల్లోకి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాముగౌడ్ కి, జనరల్ సెక్రటరీ అన్సారీ కి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. తనకిచ్చిన బాధ్యత లు సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పైన పోరాడు తానని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను భాగ్యస్వామ్యం చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్ని నిరంతరం ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు.

# కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు జయప్రదం చేయండి

-- జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**

మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులరహిత సమానత్వ సాంస్కృతికఉత్సవాలను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున కోరారు.ఈనెల 28న నల్లగొండలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కందుకూరి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి భావితరాలకు సామాజిక వివక్ష,అన్యాయాలు, దళితుల సంక్షేమం అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చలు జరగాల్సిన అవసరం ఉందన్నారు.నేటికీ కుల వివక్ష తీవ్రమైన రూపం దాలుస్తోందన్నారు.కులం,మతం పేరుతో సమాజం లో విభజనలు సృష్టించే కుట్రలు కొనసాగుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దళితులపైదాడులు, కులదురహంకార హత్యలు, కులాంతర వివాహాలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సమాన అవకాశాలు దళితులకు అందకుండా అడ్డంకులు సృష్టించే పరిస్థితులు బహిరంగంగాకనిపిస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో పూలే, అంబేద్కర్ జనజాతర ద్వారా కులరహిత సమానత్వం కోసం సామాజిక సాంస్కృతిక ఉత్సవాలునిర్వహిస్తున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుశు రాములు, జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను, ఉపాధ్యక్షుడు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దోరేపల్లి మల్లయ్య, యేసు, నల్ల రామస్వామి బొంగరల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కోడి కూయకముందే 'క్వార్టర్' షురూ!

## చౌటుప్పల్ మండలంలో తెల్లవారుజామునే మద్యం ఏరులు.. అధికారుల కళ్లు గప్పి కాదు, కళ్ల ముందే! ప్రజాప్రతినిధుల ఆదేశాలు బేఖాతర్!

**చౌటుప్పల్, మార్చి 22 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ నిబంధనలు అమలు కావాల్సిన చోట అపహాస్యమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన యంత్రాంగం వైఫల్యం బాహాటంగా కనిపిస్తోంది. చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలకు నిర్ణీత సమయం ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం చట్టం తన పని తాను చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ఉదాసీనత సామాన్య కుటుంబాల పాలిట శాపంగా మారుతోంది.

### అధికారిక వేళలు అటకెక్కాయి..



### వేకువజామునే 'బెల్ట్' జోరు!

ప్రభుత్వ నిబంధనలు, ఎక్సైజ్ చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. చౌటుప్పల్ మండలంలోని పల్లెపల్లెనా అక్రమ బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయి. మద్యం విక్రయాలకు నిర్ణీత సమయం ఉన్నప్పటికీ, ఈ బెల్ట్ కేంద్రాల్లో మాత్రం తెల్లవారుజామున 4 గంటలకే విక్రయాలు ప్రారంభం కావడం గమనార్హం. కూలీ పనులకు వెళ్లే శ్రమజీవులే లక్ష్యంగా, పక్కా ప్రణాళికతో ఈ అక్రమ నెట్‌వర్క్ సాగుతోంది. కష్టపడి సంపాదించిన సొమ్మును తెల్లవారకముందే ఈ మత్తు కేంద్రాలకు ధారపోస్తుండటంతో పేద కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇక్కడ దొరుకుతున్న మద్యం తాగి వాహనాలు నడుపుతూ జరుగుతున్న ప్రమాదాలు అనేక ఇళ్లకు తీరని శోకాన్ని మిగిల్చుతున్నాయి. ఇంత జరుగుతున్నా నిఘా పెట్టాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో బెల్ట్ షాపులను ఎందుకు ఉపేక్షిస్తున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



### ఆదేశాల అమలులో విఫలమైన యంత్రాంగం!

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో బెల్ట్ షాపులను అరికట్టాలని, మధ్యాహ్నం 1 గంట తర్వాతే మద్యం అందుబాటులో ఉండాలని గతంలోనే కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల క్షేమం కోరి ఉన్నత స్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయాలు, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారుల అలసత్వం వల్ల నీరుగారిపోతున్నాయి. ఎమ్మెల్యే హెచ్చరికలను కూడా లెక్క చేయకుండా నిర్వాహకులు బరితెగించడం వెనుక అధికారుల పరోక్ష సహకారం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### నిఘా నీడన.. నిశ్శబ్ద అంగీకారం

ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖల పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమ విక్రయాలు సాగుతున్నాయని స్థానిక మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే మద్యం అమ్ముతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వెనుక 'నెలవారీ మామూళ్ల' మత్తు ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల పల్లెల్లో ప్రశాంతత కరువైందని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి: మహిళల ఆక్రందన

"మా కష్టార్జితం మొత్తం మద్యం పాలవుతోంది.. తాగి రోడ్లపై పడిపోతుంటే చూడలేకపోతున్నాం" అని మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చౌటుప్పల్ మండలంలోని అక్రమ బెల్ట్ షాపులను శాశ్వతంగా ముగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబాలను, తాళిబొట్లను కాపాడాలని బాధితులు వేడుకుంటున్నారు.



# అనునిత్యం పల్లెల ప్రగతికి..ప్రజా ప్రభుత్వం కృషి..!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనునిత్యం పల్లెల ప్రగతికి కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం అవంతిపురం లో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే



కాక,సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. తాగునీటి, లో వోల్టేజ్ సమస్య లు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. దోమల బెడద నివారించేందుకు ప్రతి గ్రామంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. కోతులు,కుక్కల బెడద తీరేందుకు త్వరలోనే సుమారు 70 లక్షల వ్యయంతో నిర్మించే ఏ బీసీ సెంటర్ అందుబాటులోకి వస్తుందన్నారు. అది అవంతిపురం గ్రామ శివారులోనే ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్, గ్రామ కార్యదర్శి కోడిరెక్క శైలజ, వార్డ్ సభ్యులు దాసరి వసంత, చెలిమెల్ల కవిత, మోతే వెంకటయ్య, వల్దాస్ సురేష్, కాంగ్రెస్ నాయకులు దాసరి కుమార్,కుర్ర నాగరాజు, కాటూరి శ్రీను, పృధ్వి, వానరసి సైదులు, పెద్ద వెంకటయ్య మిరియాల రాములు, వెలగపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్య వ్యవస్థ దివాలా

### - టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కైలాసపు వెంకటేశ్వర్లు.

**చిలుకూరు మార్చి 22:( ప్రజా జ్యోతి )**



తెలంగాణ విద్యా రంగానికి పెద్దపీట వేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కాలంలో నేడు బడ్జెట్లో 8.22% నిధులు కేటాయించడం చూస్తే విద్యారంగాన్ని దివాలా తీసిందని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కైలాసపు వెంకటేశ్వర్లు కొనియాడారు. ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పి నేడు సగమే కేటాయించడంలో విద్యారంగాన్ని ఎంత అలసత్వానికి గురి చేస్తున్నారో అర్థం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటానికి తల్లిదండ్రుల్లో సమాజంలో పాఠశాల విద్య పట్ల ప్రభుత్వ పాఠశాల విద్య పట్ల గౌరవం పెరగాలంటే ఆ పాఠశాలల మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచటానికి ఉపాధ్యాయు లకు విద్యార్థులకు సమాజానికి పాలకవర్గాలకు అనుసంధానం చేసి మెరుగైన విద్యాబోధనకు సమాజంలోని అన్ని తరగతుల వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం ద్వారా ప్రజలకు సరైన అవగాహన ఉండి పాఠశాలలు బలోపేతం అవుతాయి కనుక ఈ ప్రయత్నంలో అటు ప్రభుత్వం ఉపాధ్యాయ లోకం సమాజం ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని ప్రభుత్వ రంగ సంస్థల సంరక్షించుకోవడంలో మనమందరం మన పాత్రలను పోషించాలని విద్యారంగా బడ్జెట్ పై భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అట్టడుగు వర్గాల ప్రజలకు కనీస విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించాలని వారు తెలియజేశారు అన్ని విశ్వవిద్యాలయా లలో కళాశాలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గొర్రె మృతి

నాంపల్లి, మార్చి ,22(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని దామెర లో మరోసారి విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా షార్ట్ సర్క్యూట్ తో గొర్రె మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలో పెద్దమ్మ గుడి వద్ద ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ బుడ్డి చుట్టూ ఎటువంటి రక్షణ కంచె లేకపోవడంతోనే కడారి శ్రీను కు చెందిన గొర్రె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కి గురై గొర్రె మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ఈ దృశ్యం చూసిన గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ బుడ్డి చుట్టూ రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జంతువుల ప్రాణాలు పోతున్నా రేపు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మనుషుల ప్రాణాలు కోల్పోయిన పట్టించుకోరా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మృతి చెందిన గొర్రె సుమారు రూ. 25వేలు నష్టం జరిగినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.అలాగే ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరారు.



# 35వ డివిజన్ లో కాలనీ బోర్డులు ఏర్పాటు

### మంత్రి కోమటిరెడ్డి, మేయర్ సహకారంతో డివిజన్ అభివృద్ధి చేస్తా...

### 35వ డివిజన్ కార్పొరేటర్ ఇటికాల మంగమ్మ శ్రీనివాస్



**నల్గొండ మార్చి 22 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 35 డివిజన్లోని పలు కాలనీలలో ఇటికాల మంగమ్మ శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో కాలనీ సూచికల బోర్డులు ఏర్పాటు చేశారు.ఆదివారం డివిజన్ లోని ఎన్జీబీ కాలనీ, న్యూ రాఘవేంద్ర కాలనీ, శివరాం నగర్ కాలనీలలో బోర్డులను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధిలో భాగంగా కాలనీలలో బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.35వ డివిజన్ లోని కాలనీలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇటికాల శ్రీకాంత్, ఇటికాల మహేష్, ఆలేరు వీరేశం, నంద్యాల మోహన్ రెడ్డి, గడ్డం భరత్, దాసరి రాజు, మదనాచారి, పున్నవాసు,శ్రీశైలం ముస్కు రవీందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, వెంకన్న, ఉదయ్, శివ, నాగరాజు, ప్రసాద్, చోటు,సాగర్ పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చిలుకూరు,మార్చి 22:( ప్రజా జ్యోతి )**

మండలంలోని బేతవోలు గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఇ ఆర్ శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బేతవోలు 24 అవర్స్ టౌన్ ఫీడర్ ఉదయం10:00 నుండి 12:00 గంటల వరకు బేతవోలు గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు హెచ్ డి/ ఎల్ టి లైన్ అడ్డు రావడం వల్ల సైడారం వేయుటకు కాంట్రాక్ట్ వర్కర్స్ వస్తున్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని కోరారు.



# బంగారుమైసమ్మ ఆలయాన్ని సందర్శించిన నూతన చైర్ పర్సన్ దంపతులు చిలుకూరి సుధా,బాలకృష్ణ





**దామరచర్ల, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలంలోని కల్లేపల్లి లో ప్రఖ్యాత గిరిజన ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న బంగారు మైసమ్మ తల్లి దేవాలయాన్ని మిర్యాలగూడ మున్సిపల్ నూతన చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ దంపతులు ఆదివారం సందర్శించారు. కోరిన కోరికలు నెరవేర్చే తల్లిగా బంగారు మైసమ్మ తల్లి దేవాలయం ప్రసిద్ధిగాంచింది. పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న చైర్మన్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి ప్రత్యేక ఆహ్వానం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, శుభాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల శ్రీనివాస్, గ్రామీణ వైద్యుడు మునీర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నీటిని కాపాడితే భవిష్యత్తు తరాలకు సురక్షితం

**మునగాల 22 ప్రజా జ్యోతి**

: నీటిని పొదుపుగా వాడుకొని కాపాడుకుంటే భవిష్యత్ తరాలకు సురక్షితం అని సర్పంచ్ విలాస కవి వసుంధర రమేష్ అన్నారు, ఆదివారం ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జల దినోత్సవం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో జల మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఈ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకుంటే భావితరాలను రక్షి ంచుకుందాం, ట్యాప్ మూసి ఉంచటం వలన నీరు వృధా కాకుండా ఉంటుంది, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అని అన్నారు, ఈ కార్యక్రమంలో డి ఈ దేవా బిక్షం, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్,




ఏఈ అరుణ్ కుమార్, ఎంపీ ఓ నరేష్, నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, కోదండ రాంపురం సర్పంచ్ బొబ్బిలి లావణ్య వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ కేశగాని నాగేశ్వరరావు, వార్డ్ సభ్యులు విలాస కవి రమేష్, భద్రయ్య,ధనలక్ష్మి లక్ష్మయ్య,రేణుక,ప్రియాంక గోపరాజు, మాజీ ఎంపీటీసీ జిల్లా పల్లి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లపాటి శ్రీనివాస్

**మునగాల మార్చ్ 22 ప్రజా జ్యోతి**

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి తండా గ్రామాలో ఆదివారం జరిగిన వార్డు నెంబర్ మాలావత్ మహేష్ వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గోపి, సీతయ్య, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# టాటా క్యాపిటల్‌కు రూ.413 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ టాటా క్యాపిటల్‌కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ డిమాండ్ నోటీసు అందింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రీఅసెస్మెంట్ ప్రక్రియలో భాగంగా ముంబై పన్నుల శాఖ రూ.413.18 కోట్ల డిమాండ్‌తో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ డిమాండ్‌లో గణన దోషాలు ఉన్నాయని, దీనిపై రెక్టిఫికేషన్ అప్పీల్ దాఖలు చేయనున్నట్లు టాటా క్యాపిటల్ స్పష్టం చేసింది. ఈ పరిణామం వల్ల సంస్థపై తక్షణమే ఎలాంటి ఆర్థిక ప్రభావం ఉండబోదని పేర్కొంది.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 143(3) రెడ్ విత్ సెక్షన్ 147 కింద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

# విద్యతోపాటు ఆత్మరక్షణ శిక్షణ అవసరమే

## - ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ,మార్చి 22, ( ప్రజాజ్యోతి ):**

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతో పాటు విద్యార్థులు ఆత్మరక్షణ శిక్షణ పొందాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో బి ఎం ఎస్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్, మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 120 మంది శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వివిధ రకాల బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, రాష్ట్ర నాయకుడు ధీరవత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఆర్క్ శ్రీజ, నూకల కవిత, ఆడోత్ అశోక్, మాజీ కౌన్సిలర్ రుణాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాయిరాల సుమన్



మునగాల మార్చి 22 ప్రజా జ్యోతి

: గరికపాటి నరసింహారావు మధ్యాహ్నం భోజన పథకంపై అవమానకర వ్యాకలు తీవ్రంగా ఖండించిన బహుజన నాయకుడు రాయిరాల సుమన్ మౌర్య, ఆదివారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పిల్లలు భోజనం కోసమే పాఠశాలకు వస్తున్నారు అనే గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు అవమానకర, బాధ్యతరహితపు వివక్షపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు, కోట్లాది పేద అణగారిన వర్గాల విద్యార్థుల గౌరవాన్ని అవమానించేలా ఉన్నాయని అన్నారు, ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై దృష్టి పెట్టలేడు మొదట భోజనం తర్వాతే విద్య అనే వాస్తవాన్ని ఎవరు నిరాకరించలేరు అనే వాస్తవాన్ని గ్రహించలేక సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులు ఈ విధంగా బాధ్యతర రహితంగా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు, గరికపాటి నరసింహారావు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయనకు ప్రధానం చేసిన రాష్ట్ర జాతీయ పురస్కారాలను వెంటనే రద్దు చేయాలి అని అన్నారు.

# ఇజ్రాయెల్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు..

## 150 మందికి పైగా గాయాలు..

**హైదరాబాద్,**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ నగరాలపై తాజాగా ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా, అరాద్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. డిమోనా నగరంలోని ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు పరిశోధనా కేంద్రం ఉంది. ఈ అణు పరిశోధనా కేంద్రానికి సమీపంలోని భవనాలపై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు పడ్డాయి ఇరాన్ దాడులతో ఈ అణు పరిశోధనా కేంద్రానికి నష్టం వాటిల్లలేదు. అయితే పౌర నివాసాలపై క్షిపణులు పడడం వల్ల దాదాపు వంద మంది గాయపడినట్టు సమాచారం. డిమోనా అణు పరిశోధనా కేంద్రం నుంచి ఎలాంటి రేడియేషన్ లీకేజీ లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ప్రకటించింది. మరోవైపు అరాద్ నగరంపై జరిగిన దాడిలో 88 మంది గాయపడినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. శనివారం నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే ఈ ఎటాక్స్ చేశామని ఇరాన్ ప్రకటించింది ).ఇరాన్ నుంచి వచ్చిన బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలు విఫలమైనట్టు వార్తలు వస్తున్నాయి దీంతో డిమోనా, అరాద్ నగరాలపై క్షిపణులు పడ్డాయి. పెద్ద ఎత్తున మంటలు చేలరేగి, భవనాలు ధ్వంసమ య్యాయి. ఈ దాడుల్లో పలువురు మరణించి ఉండొచ్చని, భవనాల కింద చిక్కుకుపోయి ఉంటారని ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. అయితే మరణాలను ఇజ్రాయెల్ అధికారులు ధ్రువీకరించలేదు. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండించారు.

# ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

**హైదరాబాద్,**

ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. “ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది” అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి




**పెన్ పహాడ్, మార్చి 21(ప్రజా జ్యోతి ):**

ప్రథమాంధ్ర పాలకుడు, నవీనశక సృష్టికర్త, కుమ్మరుల మూలపురుషుడు శాలివాహన చక్రవర్తి 1948వ జయంతిని కుమ్మర సంఘం నాయకులు నీలకంఠం జయరామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదట కుమ్మర సంఘం పెద్దలు నీలకంఠం శ్రీనివాస్, నీలకంఠం వెంకటేశ్వర్లు శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలవేసి నమస్సులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి మొట్టమొదటి తెలుగు చక్రవర్తిగా ప్రసిద్ధికెక్కారని, వారి జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టుగా తెలిపారు. ప్రభుత్వం కుమ్మరులకు కేటాయించిన 148 జీవోను అమలు చేసి శాలివాహన చక్రవర్తి, కుమ్మరి మొల్ల జయంతి, వర్ధంతులను అధికారికంగా జరిపించాలని కోరారు. కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. శాలివాహన చక్రవర్తి స్ఫూర్తితో కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం సత్యం, నీలకంఠం మహేష్, నీలకంఠం సురేష్,మహిళ నాయకులు నీలకంఠం మంగమ్మ, నీలకంఠం రేణుక, నీలకంఠం ఝాన్సీ, నీలకంఠం వీరేంద్రనాథ్, నీలకంఠం ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో క్రెడిట్ దోపిడి

## ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి చేయని ఊరు లేదు

**మునుగోడు, మార్చి,22, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ దగ్గర విలేకరి సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం మాట్లాడుతూ ఈరోజు ఏ గ్రామానికి వెళ్లినా కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. చండూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలు గా , చండూర్ ని రెవెన్యూ డివిజన్ , డిండి ప్రాజెక్ట్, శివన్నగూడెం ప్రాజెక్ట్ పనులు ప్రారంభించడం--- ఇవన్నీ ప్రభాకర్ రెడ్డి కృషి ఫలితాలు. స్పష్టంగా ప్రజలు గమనిస్తున్నారు మన దగ్గర సోలిపురం గ్రామానికి కి వంతెన మంజూరు చేయడం కూడా ఆయన అభివృద్ధి దృక్పథానికి నిదర్శనంపేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని మునుగోడు నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి తీసుకురావడం ఆయన గొప్పతనం. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కొందరు వ్యక్తులు శిలాఫలకాలను ధ్వంసం చేసారు కూల్చివేసిన ఘనత మీ కాంగ్రెస్ పార్టీది మునుగోడు ప్రజలకు ఇప్పుడు ఏ అవసరం వచ్చిన 24 గంటల్లో అందుబాటులో ఉండేవారు . ఆయన మాట తప్పరు, మడమ తిప్పరు. అలాంటి అభివృద్ధి చేసిన నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. రాజగోపాల్ రెడ్డి చెంచాగాళ్లు చేస్తున్న విమర్శలు సమయం కాదు అసలు మిమ్మల్ని రాజగోపాల్ రెడ్డి నాయకులు లా చూడట్లేదు మిమ్మల్ని బానిస లాగా చూస్తుండని గుర్తించండిమీ అనుచరులకు చెప్పండి---మునుగోడు అభివృద్ధి ప్రధాత ప్రభాకర్ రెడ్డి గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు మీకు తగిన విధంగా సమాధానం ఇస్తాము. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి పగ్గిళ్ల సతీష్, మండల నాయకులు మధనబోయిన పరమేష్ యాదవ్, పోలగొని సైదులు, నల్గొండ అంజి, జెంగిలి సాంబయ్య, భూపతి రెడ్డి, ఈద శరత్ బాబు, ఐతగోని శేఖర్, దోటి కరుణాకర్, బండారు శ్రీనివాస్, యాడవెల్లి సురేష్, గోలి ప్రవీణ్, ఓరంగటి శంకర్, గాలి సైదులు తదితర బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

